ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బన్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు:6


# ముగిసిన ప్రచారం

- అభ్యర్థులంతా ఎక్కడికక్కడే గప్ చుప్..
- నువ్వా నేనా తారా స్థాయికి చేరిన పోటీ
- రెండవ విడత ప్రచారానికి తెర





నాగిరెడ్డిపేట్,డిసెంబర్12(ప్రజాజ్యోతి):

స్థానిక సంస్థల రెండవ విడత ఎన్నికల ప్రచారానికి తెరపడింది. వారం రోజులుగా నామినేషన్లు,ప్రచారాలతో సందడి నెలకొన్న గ్రామాలు శుక్రవారం సాయంత్రంతో మూగబోయాయి. మేజర్ పంచాయితీలు,మండల కేంద్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా సర్పంచ్ అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు.

**ప్రచారం బంద్....అభ్యర్థులంతా గప్ చుప్..!**

రెండవ విడత పంచాయతీల్లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. మండలంలో ఎన్నికలు జరుగనున్నసందర్భంగా నిషేధాజ్ఞలు విధించారు. మద్యం దుకాణాలను మూసివేశారు.

మిగతా2లో..



## రెండవ విడత పల్లె పోరుకు సర్వం సిద్ధం..

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు - రేపు పోలింగ్,ఫలితాలు

నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)

నాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఎన్నికల సామాగ్రి కోసం ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్,బ్యాలెట్ బాక్సులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెండవ విడత ఎన్నికల్లో భాగంగా మండలంలో 27 గ్రామపంచాయితీలు,232 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని

మిగతా2లో..

## దేవునిపల్లి మల్లన్న జాతరకు సర్వం సిద్ధం

ఈనెల 13 నుండి 17 వరకు మల్లీ కార్జున స్వామి జాతర



2 లో

# ముగిసిన ప్రచారం

మద్యం దుకాణాలను శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి 14న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.దింతో ఎక్కడికక్కడే అభ్యర్థులు తమ తమ ఇళ్లలో ఉన్నట్టే ఉంటూ రహస్యంగా తమలైన శైలిలో ఓటు బ్యాంకు కోసం రహస్యంగా ఓటర్ ల ఇళ్లలో గుట్టు చప్పుడు కాకుండా ఎవరి కంట పడకుండా చాప కింద నీరులా ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నట్టు సమాచారం.

**అభ్యర్థులకు గెలుపు పై అలజడి..!**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యంగా ఎన్నికల కోడ్ అమలు నుండి రిజర్వేషన్ ఖరారు అయిన నుండి నామినేషన్ల పర్వం ముగిసిన నుండి అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ పొందిన అనంతరం పోటీదారులు గుర్తులు కేటాయించగానే గెలుపు గుర్రాలు తక్షణమే తమ గుర్తులు ప్రింట్ వేసి ప్రచారాన్ని ముమ్మరం చేసి వాడివేడిగా నువ్వా నేనా అన్నట్లుగా గ్రామంలో హెూరాహెూరీగా ప్రచారాన్ని శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ముగించడం జరిగింది.

నువ్వా నేనా గెలుపుపై..!

సర్పంచ్ పదవి కోసం అభ్యర్థులు పడని పాటు లేవు మొక్కని మొక్కలు లేవు ఇంటి దేవుడునైనా ప్రతిరోజు మొక్కుతారో లేదో కానీ ఓటర్ మహాశయులను ప్రొద్దున లేవగానే అక్కా,తమ్ముడు,అన్నా,చెల్లి అంటూ దండాలు పెట్టుకుంటూ ముమ్మారంగా ప్రచారం చేసుకుంటూ ఓటు తమకే వేయండి అంటూ ఒకరికి ఒకరు పై చేయి దిశగా ఓటర్ మహాశయులను బుజ్జగించారు.ఎల్లుండే పోలింగ్ ఉండడంతో సర్పంచ్, వార్డు అభ్యర్థులకు ఓటర్ల నాడి అంతుచిక్కడం లేదు.ప్రచారంలో ఓటర్లు గ్రూపులుగా ఏర్పడి ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారి వెంటే ప్రచారంలో తిరగడంతో ఓటు మాత్రం రహస్యంగా 'మీకే వేస్తాం' అని చెప్పడంతో అభ్యర్థులు అయోమయంలో పడ్డారు.

# రెండవ విడత పల్లె పోరుకు సర్వం సిద్ధం..

ఇందులో ఆరు గ్రామపంచాయితీలు సర్పంచ్ లు, 103 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని,దింతో 22 గ్రామపంచాయితీలకు ఈ నెల 14 వ తేదీ ఆదివారం రోజున ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు.మండలంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణ కోసం 189 బ్యాలెట్ బాక్సులు,187 పోలింగ్ అధికారులను,192 మంది సహాయ పోలింగ్ అధికారులను సిద్ధం చేశామని తెలిపారు.ఈ రెండవ విడత ఎన్నికలలో భాగంగా 1 సమస్యాత్మక పోలింగ్ కేంద్రమును ఉండగా అందులో 10 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అక్కడ సీసీ కెమెరాలు,వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని మండలంలో మొత్తం 25వేల 863 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఇందులో పురుషులు 12వేల 32,మహిళలు 13వేల 831 ఓటర్లు ఉన్నారన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటలని పేర్కొన్నారు.అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు,డిఎల్పివో సురేందర్,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

రేపు ఎన్నికలు.మధ్యాహ్నామే లెక్కింపు

మండలంలో రేపు ఎన్నికలు జరగనుండగా ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగనుంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. సర్పంచుల ఫలితం తేలాక అధికారులు ఉప సర్పంచుల ఎన్నిక ప్రక్రియ చేపడతారు.

పంచాయతీలు 27
ఏకగ్రీవమైనవి 6
పోటీ జరిగేవి 21
బరిలో ఉన్న అభ్యర్థులు 70
వార్డు స్థానాలు 232
ఏకగ్రీవమైనవి 103
పోలింగ్ జరిగేవి 129
పోటీలో ఉన్న అభ్యర్థులు 282

# దేవునిపల్లి మల్లన్న జాతరకు సర్వం సిద్ధం

కామారెడ్డి రూరల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ ఉత్సవాలకు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుడలి గంగారం అన్నారు శుక్రవారం ఆయన వెలుకలతో మాట్లాడారు ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తామని అన్నారు ఈ నెల 13వ మైలాపూర్ కార్యక్రమం 14న గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టుట 15న ఉదయం 6 గంటలకు అగ్నిగుండాలు 10 గంటలకు అఖండ దీపారాధన గణపతి గౌరీ పూజ స్వస్తి పుణ్యవచనం 11 గంటలకు మల్లికార్జున స్వామి కళ్యాణం 16న ఉదయం 8 గంటల బోనాల ఊరేగింపు కోడి బియ్యం సాయంత్రం నాలుగు గంటలకు ఎడ్లబండ్ల ప్రదర్శన 17న ఉదయం చక్రతీర్థం మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు అదేరోజు సాయంత్రం మల్లికార్జున స్వామి నాగవల్లి కార్యక్రమం ఉంటుందని తెలిపారు దేవునిపల్లి మల్లన్న జాతర పేరు పొందుంది జరుగుతుంది మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు దేవునిపల్లి మల్లన్న పూజిస్తారు ఈ మల్లికార్జున స్వామి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని తెలిపారు వాటిలో కచ్చితంగా ప్రజాప్రతినిధులకు గ్రామ పెద్దలకు ఆహ్వానం

# కులాలకు అతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించండి

నిజామాబాద్ డిసెంబర్ 12:

నిజామాబాద్ డివిజన్ బీసీ బిడ్డలు అందరూ ఏకమై బిసి అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు.బీసీ జేఏసీ సిరికొండ అధ్యక్షులు బండారి నరేష్ సిరికొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తోపాటు రాష్ట్ర యువజన కార్యదర్శి కొయ్యాడ శంకర్ పాల్గొన్నారు.

"ఇదే ఐకమత్యం కొనసాగితే భవిష్యత్తులో బీసీలు అదే రాజ్యాధికారం"

జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న మనకు 42 శాతం రిజర్వేషన్లు రాబోతుండగా అడ్డుకున్న కొందరు అగ్రవర్ణాల దుర్హంకారులకు బుద్ధి చెప్పాలంటే బీసీ కులస్తులందరూ కూడా ఏకమై కులాలకు అతీతంగా గెలిచే బీసీ అభ్యర్థులకు ఈ పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసి సర్పంచులుగా బీసీ అభ్యర్థులను గెలిపించాలని నరాల సుధాకర్ అన్నారు. మనమందరము ఏకమైతే దాదాపు 70% పంచాయతీలను వశం చేసుకోవచ్చని అన్నారు. అది నిన్న బోధన్ డివిజన్ ఎన్నికలతో నిరూపితమైందని అన్నారు. దాదాపు 60 శాతం గ్రామపంచాయతీలను బీసీలు కైవసం చేసుకోవడం శుభసూచకం అన్నారు.మనం సింహభాగం పంచాయతీలను గెలుచుకుంటే అప్పుడు బీసీ ద్రోహులకు గుణపాఠం చెప్పిన వాళ్లమవుతామని అన్నారు. మనం ఎక్కువ గ్రామపంచాయతీలు గెలుచుకుంటే అప్పుడు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కళ్ళు తెరుచుకొని మనకు న్యాయంగా రావాల్సిన రిజర్వేషన్లు దామాషా ప్రకారం ఇస్తాయని అన్నారు. భవిష్యత్తులో మనకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే ఈ పంచాయతీ ఎన్నికల్లో మన ప్రభావం చూపాలి కాబట్టి సెంటిమెంట్లకు, ఆర్థిక బలానికి, ఎమోషన్స్ మనోభావాలకు, ప్రలోభాలకు లొంగకుండా మన బీసీ జాతి కొరకు ఏకం కావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు సిరికొండల బీసీ జేఏసీ అధ్యక్షుడు బండారి నరేష్ సిరికొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ కొయ్యాడ శంకర్, బండారి నరేష్, చింతకుంట రామస్వామి, బాలాజి, తదితరులు పాల్గొన్నారు




# కాలభైరవ స్వామిని దర్శించుకున్న ఆరోగ్య మంత్రి



**రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం లో బౌలాష్టమి సందర్భంగా ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్య శాఖ వారు స్వామివారిని దర్శించుకుని హెూమం మరియు అభిషేక కార్యక్రమం సన్మాన కార్యక్రమం ఆలయ సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, నాగరాజు, భరత్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాటు చేయాలి

నిజామాబాద్ డిసెంబర్ 12 :

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండవ విడత ఎన్నికలు నిజామాబాదు డివిజన్ పరిదిలో జరగనున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య డిచిపల్లి సర్కిల్ కార్యాలయంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా

నిజామాబాదు డివిజన్ పరిధిలో గల సమస్యత్మకమైన అతి సమస్యత్మకమైనటువంటి పోలింగ్ స్టేషన్ లను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు (%వూూ%)ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు.ఎన్నికల రోజు సిబ్బంది తెల్లవారుజామునే తమకు కేటాయించి నటువంటి పోలింగ్ బూతు యందు సక్రమమైన విధులు నిర్వహించాలని , ఎన్నికల తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం మొత్తము పూర్తి అయ్యేవరకు ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా పాటించే విధంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని విధినిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్న అట్టి సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా నిజామాబాదు ఏ.సి.పి రాజా వెంకట్ రెడ్డి , నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ , డిచ్పల్లి సీఐ వినోద్, ధర్పల్లి సిఐ బిక్షపతి, నిజామాబాద్ రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్, డిచ్పల్లి ఎస్సై ఆసిఫ్ , జక్రంపల్లి ఎస్సై మహేష్, ఇందల్వాయి ఎస్సై సందీప్, మాక్లూర్ ఎస్సై రాజశేఖర్, సిరికొండ ఎస్సై రామకృష్ణ, ధర్పల్లి ఎస్సై కళ్యాణి, ముగ్పాల్ ఎస్సై సుస్మిత తదితరులు పాల్గొనడం జరిగింది..

# జాతీయ స్థాయి సేపక్ తక్రా పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థిని ఎంపిక

**గాంధారి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

క్రీడాకారులకు నిలయంగా పేరుగాంచిన గాంధారి మండలం మరోసారి ప్రతిభను చాటుకుంది. పోతంగల్ కలాన్ గ్రామానికి చెందిన మిట్టపల్లి భవ్యశ్రీ జాతీయ స్థాయి సేపక్ తక్రా పోటీలకు ఎంపికై గ్రామం, మండలానికి గౌరవాన్ని తీసుకువచ్చింది. అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న భవ్యశ్రీ ప్రతిరోజు ఉదయం%-%సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో కఠిన శ్రమతో సేపక్ తక్రా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, జిల్లా జట్టు తరఫున కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. తాజాగా మహబూబాబాద్ జిల్లాలో ముగిసిన రాష్ట్ర స్థాయి సేపక్ తక్రా పోటీలలో ఆమె అద్భుత ప్రతిభ ప్రదర్శించడంతో అండర్%-%17 బాలికల విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. ఈ నెల డిసెంబర్ 16 నుండి 22 వరకు రాజస్థాన్‌లోని జోద్‌పూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టును ప్రాతినిధ్యం వహించేందుకు భవ్యశ్రీ సిద్ధమైందని



పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రంగారావు తెలిపారు. విద్యార్థిని భవ్యశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

# అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ కోచ్ వర్క్‌షాప్‌కు సోనియా పవార్ ఎంపిక

**గాంధారి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

మహిళా వాలీబాల్ కోచ్‌లను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆసియా వాలీబాల్ ఫెడరేషన్, ఫెడరేషన్ డి ఇంటర్నేషనల్, భువనేశ్వర్‌లోని కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న 'కన్యా కిరణ్' ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనే వర్క్‌షాప్‌కు గాంధారి మండలం, పెట్ సంగం పరిధిలోని ధన్‌సింగ్ తండాకు చెందిన జరప్ల సోనియా పవార్ ఎంపికైంది. మహిళా కోచ్‌ల ప్రతిభాభివృద్ధి కోసం రూపొందించిన ఈ వర్క్‌షాప్ డిసెంబర్ 11 నుండి 14 వరకు ఒడిశాలోని కళింగ ఇన్స్టిట్యూట్‌లో జరుగుతోంది. ఇందులో వాలీబాల్ క్రీడలోని ఆధునిక పద్ధతులు,





నైపుణ్యాలు, అంతర్జాతీయ శిక్షణా విధానాలను అమెరికా నుంచి వచ్చిన అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన కోచ్‌లు యానా, జోన్ కేసెల్ బోధిస్తున్నారు. సోనియా ప్రస్తుతం పీఎం శ్రీ ప్రత్యేక కోచ్‌గా హైదరాబాద్‌లోని జవహర్ నవోదయ విద్యాలయంలో సేవలు అందిస్తున్నారు. మారుమూల గిరిజన తండాకు చెందిన ఆమె అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ శిక్షణ వేదికపై అడుగుపెట్టడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది. సోనియా పవార్ ఎంపికపై బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చీఫ్ ప్యాట్రన్ గుగ్లోత్ సురేందర్, అధ్యక్షురాలు సేవంత, బాధ్యులు బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో గాంధారీలో పోలీస్ కవాతు






**గాంధారి, డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

డిసెంబర్ 14న జరగనున్న గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యంలో గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా సాగేందుకు విభాగం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పట్టణంలో ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో అదనపు బలగాలు మోహరించడంతో పాటు, ఎటువంటి అవాంఛిత ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సున్నితమైన మరియు అత్యంత సున్నితమైన పోలింగ్ స్టేషన్‌లను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టామని, చట్టం-సంబంధమైన ఉల్లంఘనలు, డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రజలు భయంలేకుండా ఓటు హక్కును వినియోగించాలని, ఎవరైనా అక్రమ చర్యలు



గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ఆంజనేయులు సూచించారు.



# ఎమ్మెల్యే నిధులతో మల్లన్న ఆలయ గద్దెకు సిసి పనులు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవులపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న గద్దెనిర్మానానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో శుక్రవారం సిసి పోయించారు ఈ సందర్భంగా విడిసి ప్రతినిధులు బిజెపి నాయకులు గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో శశిధర్ రావు రవీందర్ నీలం రాజలింగం మరికంటి స్వామి శంకర్రావు గొల్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్ పై గ్రామస్థుల పిర్యాదు




**నాగిరెడ్డిపేట్, డిసెంబర్12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సిండిగారి అంజయ్య పై శుక్రవారం గ్రామస్థులు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు పిర్యాదు చేశారు. పంచాయితీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని సిండిగారి సుజాత సర్పంచ్ అభ్యర్థి గా పోటీలో పెట్టి, ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడని మా భార్యకు ఓటు వేయకపోతే ప్రభుత్వ పథకాలు రాకుండా చేస్తానని ఓటర్లకు భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని, ఎన్నికల ప్రచారంలో ఎదురుపడితే మాపై దూరుషుగా ప్రవర్తిసున్నాడని ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ఎన్నికల నియమావళిని ఉల్లఘించి తన భార్యను పోటీలో ఉంచి తానే స్వయంగా ప్రచారం చేస్తున్నాడని ఎన్నికల నిబంధనల మేరకు తక్షణమే సిండిగారి అంజయ్య పై చర్యలు తీసుకోని విధుల్లో నుంచి తొలిగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

# తుక్కోజీవాడి సర్పంచికి శుభాకాంక్షలు



**సదాశివనగర్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**



సదాశివనగర్ మండలంతుక్కోజీవాడి గ్రామ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దొడ్లే సంగారావుకు బావ గంగోల్లా వసంతరావు, గ్రామ ప్రజలు, ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి దిశగా కొత్త ఆశలు రేకెత్తించిన ఈ విజయంతో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఎన్నికైన సర్పంచికి పూలదండలు వేసి గ్రామస్థులు అభినందనలు తెలుపగా, పటాకులు పేల్చి వేడుకలు జరుపుకున్నారు. "గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, రహదారుల పురోగతిప్రతి అంశంపై ప్రత్యేకంగా పనిచేస్తాం" అని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ, "మా గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం. కొత్త సర్పంచ్ విజయంతో మంచి రోజులు వస్తాయని నమ్మకం ఉంది" అని తెలిపారు.

# యాచారం సర్పంచిగా గణేష్ నాయక్

**సదాశివనగర్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**



సదాశివనగర్ మండలం యాచారం సర్పంచిగా బానోత్ గణేష్ నాయక్ 157 ఓట్లతో సమీప ప్రత్యర్థి పై గేలుపొందారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. సేవలను గుర్తించి సర్పంచిగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజా అవసరాలపై దృష్టి సారించి అభివృద్ధి పథంలో తీసుకెళ్లినందుకు కృషి చేస్తానని అన్నారు

# సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం





**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12. (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని భారీ ర్యాలీగా స్వాగతం పలికిన నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులను అభినందిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనీ భారీ ర్యాలీ ఇందిరా గాంధీ చౌరస్తా నుండి కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుంది. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులను పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ. “గ్రామస్థులు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది,” అని అన్నారు. నూతన సర్పంచులు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ శుభ్రమైన పాలన పారదర్శకత, గ్రామ అవసరాల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువత మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలుపు

**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 12**

బీబీపేట మండల కేంద్రంలో గురువారం జరిగిన ఎన్నికల లో బీబీపేట లో మొత్తం 5585 పోలింగ్ కాగా సర్పంచి అభ్యర్థి ఎదుల్ల సాద్విక సాయి ఉంగరం గుర్తుకు 3079 ఓట్లు రాగా ప్రత్యర్థి సుతారి మమత రమేష్ లేడీ పర్స్ గుర్తు కు 1609 ఓట్లు రావడం జరిగింది. కాగా సర్పంచ్ అభ్యర్థి ఎదుల్ల సాద్విక సాయి 1470 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. బీబీపేట లో 14వార్డుల అభ్యర్థులు 1వార్డు. శ్యాగ మౌనిక, 2 వార్డు. పరకాల రవి,3 వార్డు ఏదు మాధవి,4 వార్డు కుర్లా దేవరాజు, 5 వార్డు బట్టుపల్లి రంజిత్ గౌడ్, 6 వార్డు మల్లుగారి రోజా, 7 వార్డు ధీటి దేవరాజు, 8 వార్డు మ్యాధరి లత, 9వార్డు చందుపట్ల ప్రశాంత్,10 వార్డు ఆసిఫ్, 11వార్డు రత్నగారి సతీష్ గౌడ్, 12వార్డు శ్యాగ శ్రీకాంత్, 13వార్డు బట్టుపల్లి రేవతి, 14వార్డు శిరీష లు గెలుపొందారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ సమక్షంలో ఉప సర్పంచ్ గా చందుపట్ల ప్రశాంత్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎదుల్ల సాద్విక మాట్లాడుతూ గతంలో మా భర్త మాజీ ఉప సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసారు. ఇట్టి సేవలను గుర్తించి సర్పంచ్ గా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రజా అవసరాలపై దృష్టిసారించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.



ఉప సర్పంచ్



## లింగంపల్లి సర్పంచిగా లావణ్య



**సదాశివనగర్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం లింగంపల్లి సర్పంచిగా టేక్రియాల లావణ్య గెలుపొందారు. ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జలాల్ పూర్ గ్రామానికి చెందిన జోడు ముకుందం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి దాడి చేయగా ఇంట్లో సుమారు 57.1 లీటర్ల మద్యంను పట్టుకున్నామని,సుమారు రూ.31,870 విలువ ఉంటుందని దింతో సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న ఉద్యోగులు




**నాగిరెడ్డిపేట్,డిసెంబర్12(ప్రజాజ్యోతి):**

రెండవ విడత ఎన్నికల విధులకు హాజరయ్యే నాగిరెడ్డిపేట్ మండలంలోని ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను శుక్రవారం వేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండవ విడత ఎన్నికల విధులకు వెళుతున్న ఉద్యోగులు ఆర్డర్ కాపీ ఆధారంగా బ్యాలెట్ ఓట్లు వేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవడంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నారు. మండలంలో 59 మంది ఉద్యోగులు,04 సర్వీస్ ఓట్లను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## నాడు భర్త నేడు భార్య



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన చింతాల దివ్య సర్పంచ్ గా విజయం సాధించారు తాజా మాజీ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ ఆమె భర్త కావడం గమన హారం 2013లో నిర్వహించిన ఎన్నికలలో చింతాల రవితేజ గాడు వార్డు సభ్యులుగా గెలుపొందారు 2019లో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో బీరస్ నుంచి గర్వల్ సర్పంచ్ గా చింతల రవితేజ గాడు వెయ్యి మూడు ఓట్ల భారీ మెదడుతో గెలుపొందారు అలాగే రవితేజ అమ్మ చింతల సావిత్రి వార్డు సభ్యురాలుగా తెలుపండి అంతేకాకుండా సుమారు 9 కోట్లతో గ్రామ అభివృద్ధి అన్ని రంగాలు అభివృద్ధి చేశారు ఆయన 2024 వరకు సర్పంచ్గా ఉన్నారు అయితే రవితేజ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరాడు ఈసారి గర్భిణీ గ్రామం బీసీ మహిళలకు రిజర్వ్ కావడంతో తన భార్య విద్యావంతురాలైన చింతను సర్పంచ్ భార్యలు నిలపాడు రవితేజ వార్డు సభ్యులుగా పోటీ చేస్తే గెలుపొందారు దీంతో 2013 నుంచి విరి ఇంట్లో నుండి గ్రామపంచాయతీలో పదవులు ఉండడం గమనారం ప్రస్తుతం రవితేజ గౌడ్ భార్య దివ్య సంయుక్త అభ్యర్థి పై 564 ఓట్ల మెజార్టీలో గెలుపొందారు భర్త గెలుపొందగా నేడు భార్య పోటీ చేసి గెలుపొందింది

## సరస్వతి ఆలయంలో బీట్ ఆఫర్స్ విద్యార్థుల పూజలు



**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఎల్జిపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని వివేకానంద బీటాపస్ పాఠశాల ఐదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు నవోదయ పరిషత్ లో మంచి ఉత్తీర్ణత శాతం రావాలని కోరుతూ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దత్తురావు విజయ పాండేలు సరస్వతి శ్లోకాలు చదువు పూజా కార్యక్రమం నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ రవి రెడ్డి ప్రిన్సిపల్ శ్రీకాంత్ పద్యాలు సంజు శిరీష తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో స్టేజ్-2 ఆర్వోల పాత్ర కీలకం

**ఎల్లారెడ్డి, డిసెంబర్-12(ప్రజా జ్యోతి)**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 ఆర్వోల పాత్ర కీలకమని డీఎల్పిఓ సురేందర్ అన్నారు.శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాహెరా బేగంతో కలిసి రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో భాగంగా స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేయవలసినపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎల్పిఓ సురేందర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓట్లలెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు, వివాదాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణలో ఎన్నికల నిర్వహణ జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామపంచాయతీల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి మొదటగా వార్డు సభ్యుల స్థానాలకు, అనంతరం సర్పంచ్ స్థానానికి ఓట్ల లెక్కింపు చేపట్టి ఉప సర్పంచను ఎన్నుకోవాలని తెలిపారు. ఎన్నికల్లో ఉపయోగించే సామగ్రి కవర్లు, పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టేబుళ్లు, వెలుతురు సక్రమంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కౌంటింగ్ ముందు పీవో డైరీ, బ్యాలెట్ పేపర్, అకౌంట్ పేపర్ సీల్, జోనల్ అధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజులు, ఎంపీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మాజివాడి సర్పంచిగా లోకోటి సుబ్బారావు

**సదాశివనగర్ డిసెంబర్ 12 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామ సర్పంచ్ గా లోకోటి సుబ్బారావు గెలుపొందారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.



# మొట్టమొదటి మున్నూరు కాపు సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్

**రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని రామారెడ్డి గ్రామ సర్పంచ్ మున్నూరు కాపు అభ్యర్థి బండి ప్రవీణ్ కుమార్ నూతనంగా రికార్డ్ సృష్టించడం జరిగింది. రామారెడ్డి గ్రామ పంచాయతీ ఏర్పడిన నుండి ఇప్పటి వరకు ఎవరు కూడా సర్పంచ్ ఎన్నిక కాలేదు, ప్రస్తుతం బండి ప్రవీణ్ నూతన సర్పంచ్ గా ఎన్నికవ్వడం జరిగింది.రామారెడ్డి చరిత్ర లో ఒక కొత్త మార్పులు తీసుకొచ్చి మొదటిసారి మున్నూరు కాపు అభ్యర్థిగా గెలుపొంది ఈ గెలుపు సంబంధించి సపోర్ట్ చేసిన పుట్టిన కులానికి రుణం తీర్చుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడిగా పనిచేస్తూ, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో, పాటు ప్రజలలో మంచి పేరున్న నాయకుడిగా, ప్రజలలో మంచి చెడులకు నేను ముందున్నాను అని ప్రజాసేవకు చాలా సంవత్సరాలుగా సేవ చేస్తూ గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తానని సహాయ సహకారాలు అందించిన ఘనత. ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి సహకరించిన వారికి అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈయొక్క ఎన్నికలలో బండి ప్రవీణ్ కు అవకాశం ఇచ్చి సుమారు 391 ఓట్ల మెజార్టీతో గెలిపించి తన వెన్ను తట్టి ముందున్న నాయకులకు,స్నేహితులకు యువతకు, ప్రజలందరికీ పేరుపేరునా ఈ సువర్ణ అవకాశం ఇచ్చినటువంటి రామారెడ్డి



గ్రామ ప్రజలందరికీ సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ బండి ప్రవీణ్,ఎంబీప



**రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లో రామారెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ని బలపరిచిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ సర్పంచ్ అభ్యర్థిగా నియమించినటువంటి బండి ప్రవీణ్ అత్యధిక మెజారిటీతో సర్పంచ్ గ గెలవడం జరిగింది.అలాగే సర్పంచ్,తో పాటు ఉప సర్పంచ్ హనుమాయల నవీన్ రెండు మున్నూరు కాపు కైవసం చేసుకున్నందుకు రామారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ఎమ్మెల్యే కి రామారెడ్డి సర్పంచ్ మరియు పాలకవర్గానికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు తెలిపారు.

## హరి హర అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 12**

బీబీపేట మండల కేంద్రంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవంలో భాగంగా చివరి రోజు శుక్రవారం భోజనం ఉదయం 6.00 గంటలకు గణపతి హెూమం,8.00 గంటలకు అష్టాభిషేకము,10.00 గంటలకు ఉప దేవ కలశం, 11.00గంటలకు కలశాభిషేకం చేయించారు. అనంతరం ప్రసాద వితరణ మరియు మధ్యాహ్నం 12.30నీ.లకు అన్నదాన ప్రసాదం సాయంత్రం 6.00 గంటలకు దీపారాధన, 6.30.ని.లకు మహా పడిపూజ,9.00 గంటలకు ఉత్తర పూజ, పుష్పాభిషేకం,10.30.నీ. లకు ధ్వజావరోహణం, శ్రీ బలి, హరివారాసనం కార్యక్రమాలు గురు స్వామి ఉన్ని కృష్ణన్ నంబూద్రి, మనోజ్ పాండే చేతుల మీదుగా జరిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ మరియు కమిటీ సభ్యులు అయ్యప్ప మాల ధారణ స్వాములు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోండి

### -డీఎస్పీ శ్రీనివాసులు

### - కళ్యాణి గ్రామంలో పోలీసుల కవాతు

**ఎల్లారెడ్డి డిసెంబర్ -12 (ప్రజా జ్యోతి)**

రేపు జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛ ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు కవాతు కవాతునిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘ్నత కలిగించకుండా ఓటర్లందరూ తమ తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సాఫీగా నిర్వహించుకోవాలన్నారు ఎన్నికల అనంతరం ఊరేగింపులు జరుపకూడదని సూచించారు. శాంతి భద్రతలకు విగతం కలిగిస్తే ఎటువంటి హెచ్చరించారు. ప్రచారాలు ముగిసిన తర్వాత విధుల్లో పంచాయతీ పరిధిలో



ఎటువంటి అల్లర్లకు పాల్పడదంటూ సూచించారు. అభ్యర్థులు ఓటర్లు సమన్వయం పాటిస్తూ శాంతియుత వాతలను తమ ఓటు హక్కును వినిందించుకోవాలని కోరారు. పోలీస్ కవతు నిర్వహించడం ద్వారా ఓట్లలో వారి ఓటు హక్కును ఇటువంటి ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకునేలా ధైర్యాన్ని భరోసాను నింపుతున్నామన్నారు. కార్యక్రమంలో సిఐ రాజారెడ్డి, ఎస్సై మహేష్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో గెలుపొందిన ఉప సర్పంచ్ వివరాలు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 12 ప్రజా జ్యోతి**

గ్రామం ఉప సర్పంచ్ పార్టీ గర్గుల్ జి ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ గూడెం కొండి అశోక్ కాంగ్రెస్ శబ్దపూర్ తండా మాలోత్ రవీందర్ నాయక్ కాంగ్రెస్ ఉగ్రవాయి మంత్రి భాస్కర్ కాంగ్రెస్ చిన్న మల్లారెడ్డి కొమ్మరి స్వప్న బి ఆర్ ఇస్రోజీ వాడి సిద్ధం స్వామి డి ఆర్ ఎస్ కొట్టాలపల్లి బచ్చన్న గారి గోపాల్ బి ఆర్ ఎస్ షాబ్దిపూర్ చింతల నరసింహులు వి ఆర్ ఎస్ కోరంద శ్రీధర్ రెడ్డి బిజెపి లింగాయపల్లి తోట శిరీష బిజెపి నర్సనపల్లి రాఘవపూర్ నరేష్ బీజేపీ చిమ్మకుపల్లి గొర్రె పరమేశ్వర్ స్వతంత్ర అభ్యర్థి వ్యాసం పల్లి తండా విస్లావత్ సంధ్య స్వతంత్ర అభ్యర్థి

# నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

## మాజి జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, రామారెడ్డి మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులుగా, ఉప సర్పంచ్లుగా, వార్డు మెంబర్ గా గెలిచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.రాబోయే రోజుల్లో గ్రామాలను, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్రంలోని ఆదర్శ గ్రామాలుగా,మండలంగా నిలుస్తూ ఉత్తమ గ్రామపంచాయతీలుగా రూపుదిద్దుకొని, ఇతర గ్రామపంచాయతీలకు ఆదర్శంగా నిలువాలని ఆశిస్తున్నాను. ప్రజలు మీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు , బాధ్యతతో గ్రామ సమస్యలను, అధికారులతో, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ సలహాదారుల సహకారంతో గ్రామాల అభివృద్ధిని సాధించాలని అన్నారు.



# ఎన్నికల నిబంధన పాటించాలి -ఎస్సై జి మహేష్

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 12 (ప్రజా జ్యోతి)**
పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల వద్ద 144 సెక్షన్ అమలు, ప్రజల గుమి గూడి ఉండరాదు. సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్, పోలింగ్ కేంద్రాన్ని లోనికి అనుమతి లేదు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించాలి.రెచ్చగొట్టే వాక్యలు, సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసేలా పోస్టులు చేసిన వారిపై పోలీసు చర్యలు తప్పవు.ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదు, సంబంధిత అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజు నిర్వహించుకోవాలి.
విజయం అనంతరం అదే రోజు టపాకాయలు పేల్చరాదు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసు లు సూచించిన నియమాలను పాటించాలని జక్రాంపల్లి ఎస్సై జి మహేష్
తెలిపారు. పంచాయతీ ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని సూచించారు ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.
పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.
పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు.
వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు .
ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.
విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు.
ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు.

# సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన దుంపల విజయ

## గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను.

**ఇందల్వాయి, డిసెంబర్. 12 ( ప్రజా జ్యోతి న్యూస్):**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందినదుంపల విజయ సదానంద్ గ్రామ ప్రజలపై నమ్మకంతో నామినేషన్ దాఖలు చేశారు. పంచాయతీ కార్యాలయం నామినేషన్ సమర్పించిన సమయంలో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ ప్రముఖులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడారు గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజలతో కలిసి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య రహదారి సి సి డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు. నాపై నమ్మకం ఉంచి భారీ ఆయనమెజారిటీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ సేవా భావం కలిగిన వ్యక్తి అని గ్రామానికి మంచి ఆసక్తితో ఉంటారని ప్రజలు పేర్కొన్నారు. గ్రామలో ఎన్నికల వేడి మరింత పెరిగిందని అని గ్రామస్తులు పేర్కొన్నారు. మరి కొంతమంది అభ్యర్థులు కూడా పోటికి దిగే అవకాశం ఉన్నందున ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని గ్రామంలో ఎవరు అభివృద్ధికి చేస్తారో వారికే ప్రజలు పట్టం కట్టాలన్నారు అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గా తుంపల విజయ




వైఫ్ ఆఫ్ సదానంద్ నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్తేజాన్ని తీసుకొచ్చిందని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె 14-12-2025 నాడు ఓటింగ్ ఉన్నందున భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన 58 మంది ఉద్యోగులు

### - ఎల్లారెడ్డి ఎంపీడీఓ తహెరా బేగం

**ఎల్లారెడ్డి , డిసెంబర్ 12,(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 9వ తేదీ నుంచి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా, శుక్రవారం నాటికి మొత్తం 58 మంది ఉద్యోగులు ఓటును వినియోగించుకున్నట్లు, ఎంపీడీఓ తహెరా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కామారెడ్డి జిల్లాలో రెండవ విడతలో ఈ నెల 14 న జరుగనున్న 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, ఇతర మండలాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే స్థానిక ఉద్యోగులు ఎల్లారెడ్డి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసే పోస్టల్ బ్యాలెట్ ద్వారా, 9వ తేదీన మొదటిరోజు10,11న మరి కొంత మంది ఓటు వేయగా , 12వ తేదీ చివరి రోజున 30 మంది ఉద్యోగులు ఈ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఎంపీడీఓ తహెరా బేగం తెలిపారు



## గెలుపొందిన అభ్యర్థికి సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గురువారం జరిగిన ఎన్నికల్లో 5వ వార్డు సభ్యునిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావును కలవడానికి వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. గట్టి పోటీని ఎదుర్కొని గెలుపొందిన రెడ్డి మల్లేష్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి మల్లేష్ మాట్లాడుతూ 5వ వార్డు ప్రజలకు తనను గెలిపించినందుకు రుణపడి ఉంటాను అన్నారు. అంతే కాకుండా వారికి ఏ కష్టం వచ్చినా పార్టీ పెద్దలతో మాట్లాడి పరిష్కరించడానికి ముందు ఉంటాను అన్నారు.వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

## దోమకొండ సర్పంచిగా ఐరేని నర్సయ్య





**దోమకొండ డిసెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
దోమకొండ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన ఐరేని నర్సయ్యను గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది ఈ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**బీబీపేట మండలం ప్రజా జ్యోతి డిసెంబర్ 12**

బీబీపేట మండలంలోని యాడవరం గ్రామ సర్పంచిగా ఎన్నికైన గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి నీ తమ పదవ తరగతి పూర్వ విద్యార్థులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడవరం గ్రామ సర్పంచిగా గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి గెలుపొందడం ఎంతో అభినందనీయమని తెలిపారు. మరియు గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

